విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శనివారం 01 ఫిబ్రవరి 2025 8 పేజీలు

374 మంది ఆదివాసీలకు భూ హక్కు పట్టాలు పంపిణీ

- ఐదేళ్లలో అస్తవ్యస్తం చేశారు.. ఏడు నెలల్లో ఎన్నో చేశాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - కొరిశపాడు : ఇరవయ్యేళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన 374 ఆదివాసీ కుటుంబాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూ హక్కు పట్టాలను శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ ఆర్థిక సహకారంతో సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఇటువంటి అభివృద్ధి ఎంతో చేశామని చెప్పిన గొట్టిపాటి గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఎస్టీ కాలనీలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 కొత్త కరెంటు స్థంబాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్ని కుటుంబాలకూ విద్యుత్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లోనూ సీసీ కెమెరాల రక్షణ పట్టణాలకు పోటీగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పిన మంత్రి గొట్టిపాటి మేదరమెట్ల గ్రామంలోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను

మిగతా 2 లో ...

ఇళ్లు కట్టుకోవటం లేదు..

జగనన్న కాలనీలో గృహ నిర్మాణ శాఖ పీడీ పరిశీలన

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలం హసనాబాద్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదని జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. శుక్రవారం హసనాబాద్ గ్రామంలోని జగనన్న కాలనీ లే అవుట్లను ఆయన పరిశీలించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పీడీని మండల టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యలకపాటి చెంచయ్య ఎస్సీ కాలనీ గ్రామస్తులు కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. లే అవుట్లో నిర్మించిన పలు గృహాలను, నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఇక్కడ ప్లాట్లు వద్దని, నివాసయోగ్యమైన అనుకూల ప్రాంతంలో ప్లాట్లు ఇవ్వాలని కోరారు. పీడీ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్లు కట్టుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదని, పట్టణానికి దూరంగా ఉండడం, కొండ ప్రాంతం కావడంతో లబ్ధిదారులు వెనుకడుగు వేస్తున్నారన్నారు. 7 గ్రామాలకు కలిపి 396 మందికి ఇక్కడ ప్లాట్లు ఇవ్వగా, 132 మంది బేస్ మట్టాలు వరకు కట్టారని తెలిపారు. ఇక్కడి పరిస్థితులను కలెక్టర్‌కి నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కాపురం ఈఈ పవన్ కుమార్, డీఈ సురేష్ కుమార్, దోర్నాల ఏఈ శివ శంకర్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి 2లో

నీటి వినియోగంపై దృష్టి సారించాలి

మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవటంపై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి, ఆ ప్రాజెక్టును పూర్తిచేయటానికి అవసరమైన బడ్జెట్‌పై అధికారులతో మాట్లాడారు. మూసి, పాలేరు నదిలో నీళ్లు వృధాగా సముద్రంపాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదేవిధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మతు పనులపైనా మంత్రి ఆరాతీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇరిగేషన్ ఎస్. ఈ. వరలక్ష్మి, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సహకారం 2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వైసీపీ పోరుబాట

- విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను సమూలంగా నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకుందని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున పేర్కొన్నారు. విద్యార్థుల చదువుల కోసం అందించాల్సిన ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవటంతో యజమాన్యాల నుంచి తీవ్ర ఒత్తిళ్లను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్నారని మేరుగ అన్నారు. విద్యార్థులకు అండగా ఉండేందుకు 5వతేదీన వైఎస్సార్సీపీ 'ఫీజు పోరుబాట' చేపట్టి ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని కోరుతామన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాడు-నేడు పథకంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. విద్యాభివృద్ధితోనే పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నతస్థితికి చేరుకోగలరనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. విద్యార్థులు అన్ని వసతులు కల్పించటంతో పాటు ఫీజురీయింబర్స్మెంట్ చక్కని చదువులు కొనసాగటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాలుగు త్రైమాసికాలుగా బకాయిలు పెట్టిన ఫీజురీయింబర్స్మెంట్, వసతిదీవెన ద్వారా రూ.3900కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

5న విద్యార్థుల పక్షాన ఫీజు పోరు

విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం విప్పేందుకు ఈనెల 5న వైఎస్సార్సీపీ ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టిందని మేరుగ నాగార్జున పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ నిరసనతో ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు. ఫీజుపోరు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మరుప్రోలు కొండలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వై.సోహిత్, వడ్డిముక్కల డేవిడ్, చల్లా రామయ్య, కొక్కిలిగడ్డ చెంచయ్య,మోర్ల సముద్రాలగౌడ్, గంగిశెట్టి రత్తయ్య,గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు, జోగి రాజా, తన్నీరు అంకమ్మరావు, బడుగు ప్రకాష్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

- దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా మెగాడీఎస్సీని ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను శుక్రవారం స్థానిక గుజ్జుల సరళా దేవి భవన్‌లో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధిపరిచే విధంగా దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామిక కారిడారుగా అభివృద్ధి పరచి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల పైన ఆలోచన చేసి ఉద్యమ కార్యాచరణ రూపొంది స్తామని తెలిపారు. ఈ మహాసభలలో రాష్ట్రంలోని యువత అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి నిరుద్యోగంపై పోరాటం చేయాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నెబోయిన రామంజి యాదవ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీను, అభిషేక్, వీరయ్య చౌదరి, సురేష్ పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని అమ్మవారి శాల ఆలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించటంతో నియోజక వర్గ ఆర్యవైశ్య సోదరులు ఎన్డీయే ప్రభుత్వానికి ధన్యవాద ములు తెలియచేస్తూ అమ్మవారి ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లగల్లులో పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెద్ద ఉల్లగల్లు ఎస్సీ కాలనీలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళితులు తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. అందరూ సమానమేనైనా భావనతో కలిసిమెలిసి మెలగాలన్నారు. కుల, మత, తారతమ్యంలేకుండా ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులు అందరు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై పివిఎస్ఆర్ మూర్తి, వీఆర్వో ఎం పెద్దన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సహకారం

దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభ వంతులకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని చూపిస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం దర్శిలో విభిన్న ప్రతిభావంతుల, వృద్ధులకు ఉపకరణాలు గుర్తింపు శిబిరం నిర్వహించారు. అలింకో, జిల్లా కలెక్టర్, జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో గుర్తింపు శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి కొన్ని రోజులు తరువాత చేతి కర్ర, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, కాలిపర్స్ తదితర పరికరాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాల ఎంపిక ప్రక్రియ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా సింఘాల్ వరకూ ఇలా విభిన్న ప్రతిభావంతులైన వారంతా విజేతలుగా నిలిచారు. ఎవరి జీవితాన్ని తీసుకున్నా స్ఫూర్తి ఎగిసిపడుతుంది. వారంతా పట్టుదలకు మారుపేరు. కఠోర శ్రమకు, ఆదర్శ జీవితాలకూ వన్నెలద్దిన వారు. సభ్య సమాజం నుంచి ఎన్ని ఈసడింపులు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలికిన వారు. వికలాంగులే అయినప్పటికీ వారు కొత్త ఊపిరిలూదారు. అసలు వైకల్యం అంటేనే పెద్ద సవాలు. దాన్ని ఎదిరించి మొక్కవోని దీక్షతో నేడు ముందుకు సాగుతున్నారు. శ్రమిస్తే అసాధ్యమైనదంటూ ఏదీ లేదని నిరుపిస్తూ 'విభిన్న ప్రతిభావంతులు'గా నిలుస్తున్నారు. ఈ నెల 27 నుండి 31 వరకు అలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యం లో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, అందులో భాగంగా దర్శిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరిన విధంగా త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఎన్ పాపారావు, దర్శి నియోజక వర్గం టిడిపి నాయకులు కడి యాల లలిత సాగర్, చైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేశ్వరావు, ఎంపిడిఓ కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

సజావుగా మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మున్సిపల్ సమావేశానికి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ హాజరై సభ్యులకు సహకరించాలని కోరారు. ఈ కౌన్సిల్ సమావేశంలో కోరారు. గత మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్స్ బాయికాట్ చేయటం వలన సమావేశ మధ్యలో రద్దయింది. ఈ సమావేశానికి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ హాజరవడం, వారు కౌన్సిల్లో ఉన్నటువంటి సభ్యులకు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందించాలని కౌన్సిల్ సమావేశంలో ఉన్న సభ్యులందరూ కోరారు. దానికి మున్సిపల్ సమావేశంలో ఉన్నటువంటి వైసీపీ కౌన్సిలర్లు అందరు కూడా ఆమోదించారు. ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ చీమకుర్తి మున్సిపాలిటీ చేయటంలో గతంలో తన వంతు పాత్ర ఉందని అలాంటి మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఇప్పుడు మున్సిపాలిటీలో ఉన్న నిధులు చాలా తక్కువగా ఉన్నాయని డిఆర్ నిధులు ఐదు కోట్ల దాకా వచ్చేటట్లు ప్రయత్నం చేస్తానని, ఇంకా ఈ మున్సిపాలిటీ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు తీసుకుపోవాలని సభ్యులందరినీ కోరారు. గొల్లపూడి కోటేశ్వరరావు, కందిమల్ల గంగాధర్, కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, టిడిపి కౌన్సిలర్లు మరియు వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. వారు ఈ సమావేశంలో కొన్ని ప్రతిపాదన ఆమోదించడం జరిగింది.

పొగాకు క్యూరింగ్‌పై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-కొండెపి : పొగాకు రైతులు పొగాకు క్యూరింగ్ సక్రమంగా చేసుకోవాలని పొగాకు వేల కేంద్రం అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలోని గోగినేని వారి పాలెం గ్రామంలో శుక్రవారం కొండెపి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పొగాకు రైతులకు పొగాకు ఆకు రేలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్ మరియు తదుపరి తీసుకోవలసిన జాగ్రత్తలు మీద శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పొగాకు రైతాంగం చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి వివరించినారు. పొగాకులో అన్య పదార్థములు అనగా గుట్కా కైని, సిగరెట్, బీడీలు, చాక్లెట్లు, ఇతర ప్లాస్టిక్ పదార్థములు, ఎరువుల బస్తాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఆకు రెలిచేటప్పుడు మొక్క క్రింది భాగంలోని ఆకులో గడ్డి, కలుపు మొక్కలు కలవకుండా జాగ్రత్తలు, ఆకు అల్లే ప్రాంతము మరియు షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనుట, గ్రేడు చేసిన పొగాకు బేళ్ళు కట్టునప్పుడు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లోనూ కాగితాలను ఉపయోగించరాదని తెలిపారు.తదుపరి పొగమల్లె సమూలముగా నిర్మూలించడానికి చేపట్టాల్సిన యాజమాన్యం పద్ధతుల గురించి సూచించడమైనది. పొగాకు పంట నియంత్రణ యొక్క ఆవశ్యకతను గురించి కూడా వివరించడం జరిగినది.ఏ పరిస్థితుల్లోనూ అధిక విస్తీర్ణంలో నాటడం, అధికంగా పండించడం చేయరాదు, కౌలు భూములు అద్దె బ్యారనులలో పొగాకు సాగు లాభదాయకం కాదు కనుక సొంత భూములు, బ్యారనులు ఉన్నవారు మాత్రమే పొగాకు సాగు చేయడం శ్రేయస్కరం అని తెలిపారు. పొగాకుతోపాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలైన కంది, మిరప, శనగ , పండించడం ద్వారా ప్రతికూల వాతావరణ మరియు మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని తెలిపారు. క్రిమిసంహారక మందులు వాడకాన్ని వీలైనంతగా తగ్గించుకొని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్ట వలయును. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఏ సాగర్ బాబు, మోతిలాల్, కొండలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

374 మంది ఆదివాసీలకు భూ హక్కు పట్టాలు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

వదులుతున్నామని గుండ్లకమ్మను నాశనం చేయడంతోచేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలస పోవడం తనను బాధకు గురి చేసిందని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పెన్షన్లను పెంచుతు న్నామని వికలాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. అద్దంకి టౌన్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ.1.80 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి స్థాయిలో బాగు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన పలువురు గ్రామస్తులు తమ సమస్యలను విన్నవించుకోగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మేదరమెట్ల గ్రామస్తులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని ఎన్నడూ దానిని మరచిపోలేనని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.2వేల కోట్లు

- నిర్వాసితులను ఆదుకోవాలి
- అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ 2వేల కోట్లను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ 2,000 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంపీజే , ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో కమిటీ కో ఆర్డినేటర్ డి కె ఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్యం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఆయన అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందుబాటులోకి వస్తుందని నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అన్నారు. సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. సొరంగ మార్గం వున్న కొత్తూరు గ్రామం నుండి కలనూతల గ్రామం వరకు వున్న ఫిడర్ కెనాల్ లో పిచ్చి చెట్లు పెరిగాయని, కావున వీటినే వెంటనే తొలగించడంతో పాటు కెనాల్ మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని దీంతో పాటుగా రెండో సొరంగం నిర్మాణంలో వేసిన ఐదు రంధ్రాలను పూడ్చివేసి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో 2019 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే ఆర్ ఆర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే నేటికీ ప్యాకేజీ అందలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున అర్హుల జాబితా 2019 అక్టోబర్ కు కాకుండా 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు వయసు దాటిన వారిని గుర్తించి వారందరికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని సిపిఎం కార్యదర్శి డి సోమయ్య డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం వామపక్ష పార్టీలు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును అందజేయడమే కాకుండా, ఉద్యమాలలో పాల్గొంటామని ఆయన అన్నారు. ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్కె కాసిం, సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏపి రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వర రావు, కాశయ్య, సిపిఎం నాయకుడు తిరుపతిరెడ్డి, జి.రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, నన్నేసా తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బడ్జెట్ లో నైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, తద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.అశోక్, పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఒంగోలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద గల సాగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్, రాజశేఖర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మరింత ప్రమాదకరమైనదని, దీని ద్వారా విద్య మరింత కషాయికరణ చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో తగ్గించి, ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేస్తుందన్నారు, యుజిసి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడిన కోటను ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకువచ్చిన 84, 83,85 జీవోలను రద్దు చేయకుండా, విద్యా ప్రవేటీకరణను ప్రోత్సహిస్తుందన్నారు. ఐఫియా కౌన్సిల్ పివి సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను ధ్వంసం చేసే 117 జీవోను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మాతృభాష మాధ్యమాన్ని అమలు చేయాలని, గర్భంద ఉచిత విద్య హక్కును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఏ.అమ్మయ్య, పి.ఆంజనేయులు, పిపి రంగారెడ్డి, పీడీఎస్యూ నాయకులు వినయ్, నాగలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కిషోర్ మృతి బాధాకరం

- దద్దాల నారాయణ యాదవ్
- టీడీపీ నాయకులు నివాళి

విశాలాంధ్ర-వెలిగండ్ల : జర్నలిస్ట్ బక్క కిషోర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటని పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు పేర్కొన్నారు. కిషోర్ మృతదేహాన్ని శుక్రవారం వెలిగండ్ల వారి గృహం నందు పలువురు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సాల్మన్ రాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రహ్మణ్యం, కటికల రత్నం, సర్పంచ్లు తాతపూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి, బల్లవరం నాయకులు చిలకల కృష్ణారెడ్డి, నియోజకవర్గంలోని పలువురు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వచ్ఛంద సంస్థలు జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సేస్టా ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ అధ్యక్షులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు కిషోర్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కొన్ని ఏండ్లపాటు పాత్రికేయ వృత్తికి నిబద్ధతతో సేవలందించిన కిషోర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు పత్రికలలో వార్తలు ప్రచురించి బాలల సంక్షేమానికి తోడ్పడ్డారని అన్నారు. మంచి మిత్రుడును కోల్పోయమని అన్నారు. అశ్రునయనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సాను భూతిని తెలిపారు.

మంత్రి ఆనంను కలిసిన బైరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల సరిహద్దులో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్ర మైన భైరవకోనను సందర్శించి అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధిని పున ప్రారంభించాలని, మంత్రివర్యులు ఆనంకు జయరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు చంద్ర ఉమా మహేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత చిన హాజీ మలన్ మంత్రి ఆనంను సత్కరించిన వారిలో ఉన్నారు.

దళితులపై దాడులు సహించం

ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం ఎస్సి మాదిగ కులంకి చెందిన కొండా అశోక్ పై అదే గ్రామానికీ చెందిన అగ్ర కులానికి చెందిన కొందరు యువకులు విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచిన విషయంపై శుక్రవారం పుల్లలచెరువు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబుల మాదిగ మట్లాడుతూ మాదిగ జాతిలో పుట్టిన వారు ఎవరు ఎవరికి హానిచేసేవారుకాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాదిగ,ప్రసాద్ మాదిగ,ఆంజనేయులు మాదిగ, మరియదాసు మాదిగ, ఎసోబు మాదిగ,నాగేష్ మాదిగ, కృపాదనం మాదిగ,బక్కయ్య మాదిగ మరియు తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద కేంద్రం ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-పామూరు రూరల్ : చెత్త నుండి సంపద కేంద్రం ద్వారా ఆదాయాన్ని పంచాయతీకి రాబట్టాలని ఎంపీడీవో బి సురేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శి జి అరవిందరెడ్డితో కలిసి మండల కేంద్రమైన పామూరు పట్టణం లోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పనిచేసే కార్మికులకు ఆదాయాన్ని పెంపొందించు టకు సూచనలు సలహాలు ఇచ్చారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని నరసింహానాయునిపాలెం గ్రామానికి చెందిన రామగిరి సైదమ్మ గుండె పోటుతో మృతి చెందింది. తెదేపా నాయకులు కొత్తం రఘునాథరెడ్డి, శృంగారపు నాగ సుబ్బారెడ్డి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నగదు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. టీడీపీ నాయకులు నాగులపాటి శివకోటేశ్వరరావు, నిమ్మ కాయల సుబ్బారెడ్డి, కె.సుబ్బారావు, షేక్.తోహిద్, మోడి అంజ నేయులు, కొత్తం శ్రీకాంత్రెడ్డి, మస్తాన్ ఆమె భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

'పది' విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి 2వ తేదీ అనగా ఆదివారం వెలిగండ్ల లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి తెలిపారు. ఈ ప్రతిభా పరీక్షల్లో మొదటి బహుమతి 20000 రూపాయలు రెండో బహుమతి 15వేల రూపాయలు మూడో బహుమతి పదివేల రూపాయలు నాలుగో బహుమతి 7వేల రూపాయలు ఐదో బహుమతి 5000 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముళ్లపాడులో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-సీఎస్ పురం : సిఎస్ పురం రైతు సేవా కేంద్రం పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో 48 గేదె దూడలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. అలాగే 488 గొర్రెలు,మేకలలో నట్టల నివారణ మందు 4 పశువులలో కృత్రిమ గర్భధారణ, 7 పశువులలో చూడి నిర్ధారణ, 34 పశువులకి సాధారణ జబ్బులకి చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజి.పేట పశువైద్యశాల పశువైద్యాధికారి డాక్టర్.మునీర్, కూటమి నాయకులు కోటిరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రవి, వెంకట్రెడ్డి, నాగయ్య, నరసయ్య, బోడయ్య మరియు పశు వైద్య సహాయకులు శివనారాయణ, వెంకటేశ్వర్లు, హనుమంతు, నవీన్, గౌస్య, నూర్జహాన్, ఆది పాల్గొనడం జరిగింది.

ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని యర్రబాలెం గ్రామంలో వైసీపీ కార్యకర్త పిన్నిక కాశయ్య కుమార్తె అశ్విని పుష్పాలంకరణ వేడుకకు వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొని అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. స్థానిక ఒబ్బాపురంలో ఉద్యోగ విరమణ పొందిన కొండా కాశయ్య కుటుంబాన్ని సందర్శించి ఉద్యోగ బాధ్యతలు పరిపూర్ణంగా ముగించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, బత్తుల వెంకటసుబ్బయ్య, నూనె వెంకటరెడ్డి, పాతకోట కోటిరెడ్డి, బందారు రాజు, కాలూరి రమణయ్య, షేక్.ఇమ్రాన్, పులిమి గురవయ్య, గొంగటి పోలిరెడ్డి, తాళ్లూరి నగేష్, గుంటు పోలయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల హవా

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక భాగ్యనగర్‌లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో తమ సత్తా చాటారు. జాతి స్థాయిలో జరిగిన సీనాప్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో విజయ ఢంకా మోగించారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవాల కార్యక్రమాలలో క్లస్టర్ ప్రిన్సిపల్ వేదవతి, ప్రిన్సిపల్ నిరూప్, ఏది ఆంజనేయులు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నారాయణ కరిక్యులం పోటీ పరీక్షలను సైతం తట్టుకునే నిలబడే విధానాన్ని పాటిస్తూ, విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నది తెలియజేశారు. అనంతం విద్యార్థులకు పతకాలు సర్టిఫికెట్లు బహూకరించారు.

ప్రమాదమని తెలిసినా...తప్పని ప్రయాణం

- పచ్చాకు ట్రాక్టర్లపైన కూర్చొని కూలీల ప్రయాణం
- ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్సై జి.కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : పచ్చాకు కూలీలు ట్రాక్టర్లపై ప్రమాదకర రీతిలో ప్రయాణించి కోరి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ప్రమాదమని తెలిసి మరీ ప్రయాణాలు సాగించటం చట్టరీత్యా నేరమని స్థానిక ఎస్సై జి కోటయ్య అన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాలతో కనిగిరి డిఎస్పి సూచనలతో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని కనిగిరి కందుకూరు ప్రధాన రహదారిలో పెద అలవలపాడు గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాల తనిఖీలో భాగంగా అటుగా వెళుతున్న పచ్చాకు ట్రాక్టర్ల పైన పచ్చాక కూలీలు ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తుండడానిని గమనించి ఆ వాహనాలను ఆపి కూలీలను దించి ట్రాక్టర్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పచ్చాక ట్రాక్టర్లకు ఇరువైపులా డోర్లను తీసి ప్రయాణికులను ఎక్కించరాదని అలాగే పచ్చకు పైన కూలీలు ఎక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి అడ్డదిడ్డంగా వాహనాలలో కూలీలు ప్రయాణం సాగిస్తే వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూలీలకు డ్రైవర్లకు హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించటం పచ్చకు ట్రాక్టర్లకు ఇరువైపులా డోర్లు తీసి ప్రయాణించటం పచ్చాకు పైన కూలీలను ఎక్కించటం తదితర అంశాల దృష్ట్యా డ్రైవర్లను హెచ్చరించి అపరాధ రుసుము విధించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై జి కోటయ్య వాహనదారులను హెచ్చరించారు.

గర్భిణీలు, పిల్లలపై ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి : ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర - కనిగిరి : స్థానిక అమరావతి గ్రౌండ్ నందు శుక్రవారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, పసిపిల్లల ఆరోగ్య విషయంలో ఆశా వర్కర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా గ్రామాలలో నివసిస్తున్నటువంటి గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపంతో ఇబ్బంది పడటం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల వివరాలు సేకరించి స్థానిక పిహెచ్‌సిలో అందజేయాలని, పోషకాహారం లోపించడం వల్ల పుట్టే పిల్లలు మానసిక, శారీరక లోపాలతో పుట్టే అవకాశం ఉందని, అలాగే పోషకాహార లోపం వల్ల కానీ ఒత్తిడి వల్ల కానీ మానసికంగా ఇబ్బంది పడుతున్న గర్భిణీలు, చిన్న పిల్లలు ఎవరైనా ఉంటే వారిని పిహెచ్‌సికి తీసుకువస్తే ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆశా వర్కర్లు వారి యొక్క సమస్యలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆశా వర్కర్ల పనితీరు చాలా బాగుందని అలాగే గ్రామాలకు ఆశ వర్కర్ల అవసరం ఎంతైనా ఉందని మీ ప్రతి సమస్యను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం అమరావతి గ్రౌండ్ నుండి ఎమ్మెల్యే నరసింహారెడ్డి ఆశ వర్కర్లతో కలిసి ర్యాలీగా గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

చిన్న గుడిపాడులో నీటి ఎద్దడి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో మంచినీటి కోసం గ్రామస్తులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గతంలో చేసిన బిల్లులు ఆపడంతో సర్పంచ్ పట్టించుకోలేదు తన బిల్లు తనకు వస్తే చేస్తానని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసి కులాలు 450 కుటుంబాలు ఉన్నాయి. వీరందరూ ఈ సమస్య పరిష్కారం కాకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహిస్తారని కేజీ రోడ్డును దిగ్బంధం చేస్తామని ఈ సమస్యను పరిష్కరించేంతవరకు రోడ్డుపై బైఠాయించి సమస్య పరిష్కరించేంతవరకు దిగ్బంధం చేస్తామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఈ మంచినీటి సమస్యను పరిష్కరించాలని పార్టీ కార్యదర్శి దుగ్గుపూడి తిరుపతిరెడ్డి తెలిపారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని అనుమలవీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు అధ్యక్షతన ఎంపిడిఓ సూరె వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాచర్ల ఎంపిడివో మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం అలాగే ఇతర సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. పదవతరగతి విద్యార్థులు ఇష్టపడి చదవి పదవతరగతి అత్యధిక మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు రాచర్ల ఎంపిడివో సూరె వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయులు మాగులూరి శ్రీకాంత్‌ను సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాచర్ల ఎంపిడివో సూరె వెంకటరామిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ ఉపాధ్యాయులు సన్మానించారు ఈ కార్యక్రమంలో యం ఆర్ సేవా సంస్థ అధ్యక్షుడు మణికంఠ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం

సమస్యలు పట్టించుకోని మున్సిపల్ కౌన్సిల్

విశాలాంధ్ర - చీరాల : ప్రజా సమస్యలపై చర్చించాల్సిన మునిసిపల్ కౌన్సిల్‌లో వ్యక్తిగత అహం సరికాదని ప్రజా ప్రతినిధులు సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కరించుకొని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం చీరాల మునిసిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస నడుమ వాయిదా పడింది.

గత కౌన్సిల్ సమావేశంలో వార్డులలో మురికి కాలువల్లో పూడిక తీత పనుల విషయమై జరిగిన చర్చలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావును అవమాన పరిచారని రసాభాస జరిగి సభ వాయిదా పడింది. తద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచు కోలేదు. శుక్రవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్‌లో 27 అంశాలను పొందు పరచి చర్చ మొదలు పెట్టే సందర్భంగా ప్రతిపక్ష కౌన్సిలర్లు 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యనందంను గత కౌన్సిల్‌లో చేసిన వ్యాఖ్యలకు గానూ సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. అయితే సల్లూరు సత్యానందం నేను సభలో ఎవరిని కించపరచి మాట్లాడలేదని చైర్మన్ అన్న చైర్మన్ కుర్చీ అన్న తనకు అపార గౌరవం ఉందని నేనేమైనా తప్పుగా మాట్లాడాను అని భావిస్తే నా మాటలు వెనక్కు తీసుకుంటానన్నారు. దీనికి ఒప్పుకొని ప్రతిపక్ష కౌన్సిలర్లు గట్టిగా పట్టుబట్టడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ వాదోపవాదాలో భాగంగా మునిసిపల్ చట్టం 1965 ప్రకారం కౌన్సిలర్ సత్యానందం చైర్మన్‌కు క్షమాపణ చెప్పాలని లేదంటే సభ నుంచి సస్పెండ్ చేస్తానని చెప్పిన చైర్మన్ వాదోపవాదాలు నడుమ కౌన్సిలర్ సత్యానందన్ని మూడు మాసాలు సస్పెండ్ చేశారు.

సభలో తీవ్ర గందరగోళం జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే మాలకొండయ్య సభలోకి వచ్చారు. కౌన్సిలర్ సస్పెన్షన్‌పై కమీషనర్‌తో చర్చించారు. సస్పెన్షన్ రద్దు చేయాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు.

- ప్రజా సమస్యలపై చర్చ జరపని వ్యక్తికి చైర్మన్‌గా అర్హత ఉందా : మాలకొండయ్య

ప్రజా ప్రతినిధిని సభలో మాట్లాడుతాను అని అడుగుతుండగానే చైర్మన్ సభను వాయిదా వేసి వెళ్ళిపోయారంటే ఆ వ్యక్తికి చైర్మన్‌గా పని చేసే అర్హత ఉందోలేదో చీరాల పట్టణ ప్రజలు ఆలోచించాలని ప్రజా సమస్యలు చర్చించేందుకు ప్రజలు కౌన్సిలర్లకు అవకాశం కల్పిస్తే కనీసం ప్రజా సమస్యలు చర్చించే ఓపిక చైర్మన్‌కు లేకపోతే ఎలాగన్నారు.

గత ప్రభుత్వం మాదిరి ఏది పడితే అది చెయ్యాలనుకుంటే కుదరదని ప్రజలకు సేవ చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని 9సచివాలయంలలో నూరు శాతం పెన్షన్లు పంపిణీ చేయాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం 5.30 నిముషాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి ఆదేశించారు.

చంద్రన్న స్వయం ఉపాధికి దరఖాస్తు స్వీకరణ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో అన్ని గ్రామాలలో చంద్రన్న స్వయం ఉపాధి పథకంలో రుణ సౌకర్యం పొందేందుకు లబ్దిదారులు ఈనెల 7వ తేదీలోపు ఆయా గ్రామాల సచివాలయాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. బీసీలకు 31 లక్షలు,16 యూనిట్లు ఈబీసీలకు 14 లక్షలు ఎనిమిది యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పింఛన్లను సజావుగా పంపిణీ చేయాలి: ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు సజావుగా పంపిణీ చేయాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ పై శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో ఎంపీడీవో నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తొలిరోజే పింఛన్లు పంపిణీ నూరు శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఉదయం 5.30 గంటలకే లాగిన్ అయి పింఛన్ దారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ ఎం.రవి శంకర్ ఉన్నారు.

ఘనంగా గద్దర్ 76వ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా యుద్ధనౌక గద్దర్ 76వ జయంతి దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా యుద్ధనౌక వాగ్గేయ కారుడు గద్దర్ 76వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని పాత ఎండిఓ ఆఫీసు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే మహనీయుల విగ్రహాలు గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సీనియర్ దళిత నాయకులు అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక మాట్లాడుతూ 5000 పాటలుపైన పాడి ఒక మూడు వేల విప్లవ పాటలు రచించి భారత దేశంలోని అత్యున్నత స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కారంచేడు, చుండూరు, నీరుకొండ, పిప్పర, టంగుటూరు, బదిరి కుప్పం ఇలా ఎన్నో గ్రామాలలో దళితులపై జరిగిన దాడులకు నిరసిస్తూ జననాట్యమండలిలో సాంస్కృతిక విప్లవ ఉద్యమకారుడుగా ఆయన పాటలు పాడి ప్రజల్లో చైతన్యాన్ని నింపాడన్నారు. అలాంటి మహనీయుని మనం గుర్తు చేసుకోవడం అదృష్టంగా భావిస్తూ 1989లో బాపట్ల ఎస్సీ హోమ్‌లో ఆయన గజ్జె గట్టి పాట పాడి ఇక్కడి నుండి కారంచేడు బాధితుల దగ్గరకు వెళ్లాడని చార్వాక గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుదే రాజారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన బాబు, కులవక్షత పోరాట సమితి నాయకులు శరత్, ఏయస్‌పిఎస్ నాయకులు కుమ్మరి శామ్యూల్, అంబేద్కర్ ఇన్ఫ్ కంచర్ల వెంకటగిరి, దాసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులు ఆరోగ్యంతోనే ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశుసంవర్ధక శాఖ రేపల్లె ఏడీ బి.నాంచారయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అడవులదీవి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, శ్రీ సత్య సాయి సేవా సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంను ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకుల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశుపోషకులకు ఎంతగానో దోహద పడతాయని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ శిబిరంలో కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం. హేమ ప్రియ, సిబ్బంది పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. రిటైర్డ్ ఏడీ పున్నయ్య శాస్త్రి ఉచితంగా మందులను అందజేశారు. శ్రీ సత్య సాయి సేవా సమితి వారు రైతులకు 100 జామ, 100 నిమ్మ మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు శ్రీనివాసరావు, గోవర్ధన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ లక్కెన బోయిన ఎస్తేరమ్మ అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశపు హాలులో జరిగింది. సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరిచిన 34 అంశాలను కౌన్సిల్ సభ్యులకు మున్సిపల్ ఆర్ఐ అర్జున్‌రావు చదివి వినిపించారు. అజెండాలోని అంశాలను కౌన్సిల్ ఆమోదించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, కౌన్సిల్ సభ్యులు మేనేజర్ శ్రీదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచన మేరకు కూటమి నేతలు వస్త్రములు సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, కొల్లా శివరామప్రసాద్, అడపాల కృష్ణ, ఊటుకూరి నిర్మల, కొత్తూరి సునీత, తులసి రాజేష్, మురళీ, బుజ్జి, సురేష్, వినయ్, గోపికృష్ణ ఇతరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు టీడీపీ సీనియర్ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు రూ.15 వేల విలువ గల కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.రత్నకుమారి మాట్లాడుతూ కళాశాలలో కుర్చీలు లేక ఇబ్బందిగా ఉండటంతో ఆ విషయాన్ని కనపర్తి నాగేశ్వరరావు దృష్టికి తీసుకుపోవటం జరిగిందని ఆయన వెంటనే స్పందించి 20 కుర్చీలను కొనుగోలు చేసి కళాశాలకు అందజేశారన్నారు. ఆయనకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, గుండు వీర శంకరరావు, గుండు గోపికృష్ణ, షేక్ రసూల్, బోయపాటి నాని, మోషే, యలమంద, అంకినీడు, విజయలక్ష్మి, అబ్బుల, బషీర్ మార్కండేయులు, అరుణ, నాగరాజు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌రావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరగనున్న సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సీపీఎం ప్రచార జాత శుక్రవారం అద్దంకి పట్టణానికి చేరుకుంది. నాయకులు స్వాగతం పలికారు.

కార్యక్రమంలో సీపీఎం నాయకులు మొండ్రు ఆంజనేయులు, మజుందార్, గంగయ్య, తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - చీరాల : చైతన్య భారతి డిగ్రీ కాలేజీలో గత నెల రోజులుగా ఏపీ ఎస్ఎస్డిసి బెంగుళూర్‌కి చెందిన ఉన్నతి ఆధ్వర్యంలో యునెక్స్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఆంగ్లభాషపై పట్టు జీవన నైపుణ్యాలు నైతిక విలువలు, ఇంటర్వ్యూలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, జనరల్ సైకాలజీ గురించి ట్రైనర్, చేంజ్ మేకర్ కె.రామకృష్ణా రెడ్డి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరం రావు, ఇంఛార్జి ప్రిన్సిపాల్ రాంబాబు, నాన్ టెక్నికల్ ఆఫీసర్ నాగ వెంకట్‌లు మాట్లాడుతూ శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థిపైన పేర్సోన్న స్కిల్స్ నేర్చుకొని జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, అండ్ వాల్యూస్, పర్సనాలిటీ డెవలప్మెంట్, జనరల్ సైకాలజీ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.ప్రణయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రామకృష్ణ, కళాశాల డైరెక్టర్ సురేష్, ఉస్మాన్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు తొలగించండి

విశాలాంధ్ర - చీరాల : స్మార్ట్ మీటర్లు తొలగించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. శుక్రవారం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ చీరాల మండల తహసీల్దారు గోపి కృష్ణకు దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని అమ్మమంటే అడవి కొనమంటే కొరివిలా ఉన్నాయన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేయాలని తక్షణమే నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, వెంకట చలపతి, సుబ్బారావు, వెంకట్రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన గొప్పవరం పౌరహక్కులని వాటిని ప్రతి పౌరుడు తెలుసుకొని ఉండాలని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ మస్తాన్‌రావు అన్నారు. మండలంలోని జాగర్లమూడి ఎస్సీ కాలనీలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీద, ధనిక తేడా లేకుండా అందరూ సమానంగా పౌర హక్కుల సేవలను పొందవచ్చని సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేలా పౌరహక్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఆర్యవైశ్య కుల దేవత కార్యక్రమాలు శుక్రవారం పుల్ల చెరువు మండల ఆర్యవైశ్య అధ్యక్షులు జీవీ గురునాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్యవైశ్య మహిళలు పులచెరువు బస్టాండ్ సెంటర్ నుండి వాసవి మాత, కలిశాల తోటి గ్రామంలో ఊరేగింపుగా శ్రీ కోదండ రామ మండపం వద్ద వాసవి మాత పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం మండలం పార్టీ నాయకులు పయ్యాల ప్రసాద్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యలకు అండదండగా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల కులదేవత వాసవి మాత ఆత్మహత్య దినోత్సవాన్ని ప్రభుత్వం 181 జీవన్ తీసుకువచ్చి సాంప్రదాయబద్ధంగా రాష్ట్ర పండుగ ప్రకటించటం టీడీపీ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నెరవేరుస్తూ ఈరోజు పెను గొండలో సాంప్రదాయపద్దంగా వాస విమాతకు పట్టు వస్త్రాలు, తిరుపతిలో వెంకటేశ్వర స్వామికి, విజయవాడలో దుర్గమ్మ కు పట్టు వస్త్రాలు ఎలా తీసుకెళ్తారో అదే విధంగా ఆర్య వైశ్యలను గౌరవించడం జరిగిందని అన్నారు, గ్రామంలో కార్యక్రమం చేపట్టటం చాలా సంతోషదాయ కమన్నారు. కాసుల వెంకటేశ్వర్లు రాగి కలిసియాలను 108 సమర్పించడం అందరు సంతోషమని అన్నారు కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఉప్పుల హనుమంతరావు, గోవవరపు చెన్నకేశవులు, గోవ వరపు ఏడుకొండలు, ఉప్పల సుబ్బారావు, గోవవరపు బాల హనుమంత రావు,, చిల్లంచెల సుబ్బారావు, గోపవరపు అనిల్ కాసుల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శ్రీనివాసరావు , గజ్వేల్ భాస్కరరావు ఆర్యవైశ్య మహిళలు కలిశాల తోటి పూజలు పాల్గొన్నారు, అర్చకులు శేషు బట్టలు అనంతచార్యులు, టంగుటూరి రామలింగయ్యలు, అమ్మవారికి ఘనంగా అర్చన అష్టోత్తర 108 కళాశాల తోటి పూజ కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్

విశాలాంధ్ర-గిద్దలూరు : వీధి బాలల దినోత్సవం మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని సాయి (దీప్తి) ఒకేషనల్ మరియు రాజు పారామెడికల్ ఇనిస్టిట్యూట్ నందు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి మనిషి తన కుటుంబ క్షేమం కోసం ఎంతో కష్టపడాలని, సమాజంలోని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు మనిషి మనుగడకే హాని చేస్తాయని ,అవి సేవించిన వారు తమ శరీరంపై పట్టు కోల్పోవడమే కాకుండా విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో ఉండిపోతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వల్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. 14 సం. లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని, పనుల్లో నియమించుకోవడం చట్టరీత్యా నేరమని, రాజ్యాంగం ప్రకారం మనకు సంక్రమించిన హక్కులను జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని, మగ పిల్లలు ఆడపిల్లలు ఇద్దరు సమానమే అని ఇద్దరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు .వీధి బాలలను గుర్తిస్తే తప్పనిసరిగా సంబంధిత పోలీసు వారికి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కె.రాజు, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదనరావు ,విద్యార్థులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. తర్వాత గిద్దలూరు సబ్ జైల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి గారు విచారణలో ఉన్న ఖైదీలకు దోమల నుండి రక్షణ కల్పించాలని జైలు సిబ్బందికి తెలియజేశారు. వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. విచారణలో ఉన్న ఖైదీల పై ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి చట్ట ప్రకారం అన్ని సౌకర్యాలు కలగజేయాలని తెలియజేశారు. సబ్ జైల్లో ఉన్న వస్తువుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ ఇన్‌ఛార్జి సూపరింటెంట్ పి. రవీంద్రనాథ్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు, విచారణ ఖైదీలు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు సత్కారం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమర వీరాయపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎందు ఎస్ జి టి గా ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న తుమ్మల సూర్య నారాయణ శుక్రవారం ఉద్యోగ విరమణ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ-2 సిహెచ్ సుబ్బారావు అలాగే ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాక జనార్దన్ హాజరయ్యారు. సూర్య నారాయణ సుదీర్ఘంగా 37 సంవత్సరాల సర్వీసులో ఉద్యోగ నిబద్ధతతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారని అందరూ కొనియాడారు. జీవస్టీ పాఠశాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు గ్రామస్తులు అనేక గ్రామాలను నుండి విచ్చేసిన బంధుమిత్రులు స్నేహితులు పూర్వపు విద్యార్థులు విద్యా కమిటీ చైర్మన్ సూర్య నారాయణని ఘనంగా సత్కరించారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు పంటలు సాగు చేసే ముందు విత్తన శుద్ధి చేసినట్లయితే తెగుళ్లు నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో శుక్రవారం జీఏపీ పొలంబడి రబీశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు పంట సాగు చేసే ముందు విత్తనాన్ని తప్పకుండా ట్రైకోడెర్మా విరిడి 10 గ్రాముల ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తినట్లయితే ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు వంటివి సమర్థవంతంగా నిర్మూలించవచ్చని అన్నారు.

గోశాలలో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-దర్శి : వెంకటాచల పుణ్య క్షేత్ర శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలోని "గోశాల" లో హిందువులకు పవిత్ర దైవం లాంటి, మూగ జీవాలైన 80 ఆవులకు దూడలకూ పశువైద్య శిబిరాన్ని "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ"ఎగ్జిక్యూటివ్ మెంబరు మరియూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో, దరశి మండలం బొట్లపాలెం పశు వైద్యాధికారి డాక్టర్ యం.బసవయ్య స్వీయ పర్యవేక్షణలో, తన సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్టేసి పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కపురం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని 84 లక్షల జీవరాశులలో మానవ జన్మ చాలా ఉన్నత మైనదీ, ఉత్తమమైనదని, మిగతా జీవరాశులకు మనుషులకున్నంత పరిజ్ఞానంలేదని, మనిషి అన్ని విధాలుగా వివేకవంతుడు గనుకనే మూగజీవాల పట్ల దయాదాక్షిణ్యాలను ఉండాలని కోరారు. డాక్టర్ యం.బసవయ్య ప్రసంగించారు. పశువైద్యశాల సిబ్బంది, గోశాల నిర్వాహకులు ఆలయ పెద్దలు పాల్గొన్నారు. అంటే కాకుండా బసిరెడ్డిపల్లె మరియు వెంకటాచలం పల్లెలో పశువులకి నట్టల నివారణ మందులు పంపిణీ చేయటం జరిగింది. గర్భ కోశ వ్యాధులకి మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందా సమస్త ప్రతినిధులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Mallavarapu Seetharamaiah (Old Name), S/o. Mallavarapu Venkata Subbareddy, R/o. D.No.2-10-A, Narasapuram Agraharam, Prakasam Dist. - 523 272. I, declare that I, have changed my name as MALLAVARAPU SEETHARAMIREDDY (New Name). Here after my name is known and called as MALLAVARAPU SEETHARAMIREDDY.

ఏవీ రమణ సేవలు అభినందనీయం

పదవీ విరమణ సభలో వక్తలు

విశాలాంధ్ర-మచిలీపట్నం: రిటైర్మెంట్ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో జరిగేదేనని, మిగిలిన జీవితాన్ని సుఖ సంతోషాలతో జీవించాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంటెంట్ డి.ఆశాలత పేర్కొన్నారు. శుక్రవారం ముడుస్తంభాల సెంటర్లోని ఎస్ఎస్ఆర్ కళ్యాణమండపంలో ఏవీ రమణ పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ హాస్పటల్‌కు వచ్చిన రోగులను సొంత మనుషుల్లాగా చూసుకుంటూ వైద్య సేవలు చేసేదని ప్రసంశించారు. విధినిర్వహణలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవడం తప్పవని, డాక్టర్స్ తోటి, తన తోటి వైద్య సిబ్బందితో నవ్వుతూ సలహా ఇచ్చేవారని, రాత్రి అనగా పగలనకా రోగులకు సేవ చేస్తూ తన చేసిన సేవలు అభినందించక తప్పదని ఆమె అన్నారు. సీపీఐ రాష్ట్ర కంట్రోలర్ కమిటీ సభ్యులు మోదుమూడి రామా రావు మాట్లాడుతూ ఏవీ రమణ చేసిన సేవలు ఎంత చెప్పినా తక్కువేనని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలిగా సేవలు చేశారని, సభ్యు ల సమస్యలను ఆమె ఎంతో చాక చక్యంగా పరిష్కరించేదని కొనియా డారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెం టెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ నిరంజన్ కుమార్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కార్య దర్శి ఉల్లి కృష్ణ, బత్రాజు రాంబాబు, కరెడ్ల అంజనీ కుమార్, డాక్టర్స్, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన: కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సంద ర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం కన్యా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ కొల్లూరి. చిన్నా, తమ్మన వెంకట సుబ్బారావు, ఇమ్మడి నాగపోతరావు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ప్రధాన అర్చకులు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పలువురు టీడీపీ నాయకులు పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించారు. కొల్లూరి రాధాకృష్ణ, జవ్వాజీ.నాగు, కోడూరు రమేష్, గుర్రం నారాయణ పాల్గొన్నారు

ఎరువుల షాపుల్లో తనిఖీ

విశాలాంధ్ర-కంచిక చర్ల: మండలంలో ఎరువుల దుకాణలలో తనిఖీ నిర్వహించారు. కంచికచర్ల గ్రామంలో జుజూరు రోడ్డులో శ్రీ విజయ దుర్గ పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ రికార్డుల పరిశీలించగా లైసెన్సులో ఫారం ఓ లేకపోవటం వలన అమ్మకాలను నిలిపివేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నందిగామ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ సహాయ సంచలకులు శశికళ ఆధ్వర్యంలో తనిఖీ జరిగింది. మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్, సహాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్రో బాల్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-పెదపా రుపూడి: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 24వ గ్రిగ్ గుడివాడ సబ్ జోన్ బాల బాలికల ఆటల పోటీలలో పెదపారుపూడి మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సీనియర్ బాలికల విభాగం త్రో బాల్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన సందర్భంగా మార్పు ట్రస్ట్ అధినేతలు రావూరి సాధిక్, రావూరి చిన్న కోటేశ్వరరావులు విద్యార్థులను శుక్రవారం అభినందించారు. ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ మెయింట నెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేస్తారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి 12గంటల వర కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వీరపనేనిగూడెం, ఏపీఐఐసి ఇండస్ట్రియల్ ఏరియా, తెంపల్లి, మర్లపాలెం హౌసింగ్ కాలనీ, బల్లిపర్రు, మెట్లపల్లి, ప్రాంతాల్లో సరఫరా నిలిపివేత కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

నాగేశ్వరరావుకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర - చల్లపల్లి: అరజా నాగేశ్వ రరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాగోలు పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు శుక్రవారం పదవి విర మణ చేశారు. ఈ సందర్భంగా సర్పం చ్ తోట శ్రీనివాసరావు అధ్యక్షతన అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ నాగేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా వక్కలగడ్డ, చల్లపల్లి, పాగోలు పంచాయతీలలో బిల్ కలెక్టర్ గా విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. చల్లపల్లి ఎంపీడీవో ఏవీ రమణ, చల్లపల్లి జడ్పిటిసి రాజుల పాటి కళ్యాణి, ఈఓఆర్డి వి.రవిశంకర్, సూపరెంటెంట్ అతావుల్లా, శ్యాంసన్, బ్రహ్మానందరావు, గ్రామ కార్యదర్శి పి.రాంబాబు, చల్లపల్లి గ్రామ కార్యదర్శి పెర్ని మాధవేంద్రరావు, విశ్రాంత ఈవోఆర్డి దాసి సీతారామారావు, గ్రామ పెద్దలు వేమూరి రమేష్ బాబు, మేకా పెద్దబ్బాయి, ఎంపీడీవో కార్యా లయ అధికారులు, పాగోలు పంచా యతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు తదితరులు నాగేశ్వరరావు- శేష కుమారి దంపతులను పూలమా లలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

4లోపు కార్మికులకు జీతాలు, పీఎఫ్‌లు చెల్లించాలి

విశాలాంధ్ర - గుడివాడ: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, శానిటేషన్ మహిళా పారిశుధ్య కాంట్రాక్టర్ గత 2 నెలల జీతాలు, 3సంవత్సరాల పీఎఫ్‌లు ఫిబ్రవరి 4లోపు చెల్లించకుంటే నిర్వదీక సమ్మెను చేస్తామని ఏఐటీయూసీ గౌరవ అధ్య క్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, కార్య దర్శి చింతలూరి సత్యనారాయణ, ఎన్జీవోస్ గుడివాడ తాలుక యూనిట్ కార్యదర్శి గోగులమూడి రాజేంద్ర హెచ్చరించారు. శుక్రవారం అన్నే నర సింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, శానిటేషన్ మహిళా కార్మికులు జీతా లు, పీఎఫ్‌లు విషయమై చర్చలకు వచ్చిన జిల్లా డిసిహెచ్ఎస్ డా॥ జయరాజు, ఆసుపత్రి సూపర్‌డెంట్ ఇందిరదేవితో ఏఐటీయూసీ, ఎన్జీవో నాయకులు చర్చలు జరిపి ఫిబ్రవరి 5లోపు కార్మికులకు జీతాలు, పీఎఫ్ బకాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని లేని పక్షంలో సమ్మె చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డాది రమణమ్మ, కనుమూరి విజలక్ష్మీ, వెల్పూల ధనలక్ష్మీ, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మవతి, కోటేశ్వరమ్మ, థెరేజమ్మ, మణిమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరీ అమ్మవారి పల్లకీసేవ

విశాలాంధ్ర - చల్లపల్లి: వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం చల్లపల్లిలో శుక్రవారం భక్తిశ్రద్ధ లతో జరిగింది. కన్యకా పరమే శ్వరీ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగా రావుల ఆధ్వర్యంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ భవనంలో కార్యక్రమం ప్రారంభమైంది. అవ నిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి చిత్రపటానికి పూజ లు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో చేప ట్టిన కలశజ్యోతి ప్రదర్శన, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహ పల్లకీసేవను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఆర్యవైశ్యసంఘ నేతలు జల్లూరి ప్రసాద్, కొల్లిపర సాంబశివరావు, తమ్మన సతీష్కుమార్, దింటకుర్తి జ్యోతి, ఉరిమి మణికాంత్, కొల్లిపర నళిని వరలక్ష్మి, చెన్నగిరి సుజాత, తమ్మన సాంబశివరావు, దేసు సుధాకర్, మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం, వరదా రాజశేఖర్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ

విశాలాంధ్ర-కురిచేడు: స్థానిక ప్రధాన కూడలిలో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టి పాటి లక్ష్మి కడియాల లలిత్‌సాగర్ శుక్రవారం ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు అందరూ ఘనంగా ఆహ్వానం పలికారు. అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణము కన్నా ఆశయమే గొప్పదని 102 మంది ఆర్యవైశ్య పుణ్య దంపతులకు మోక్ష ప్రాప్తి కల్పించి శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ చేసుకున్నది ఈ రోజున ఆత్మా ర్పణ దినోత్సవంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని దృష్టిలో శిక్షించి శిష్టులను రక్షించి జగజ్జనని కన్యకాపరమేశ్వరి అవతారం దాల్చారు. అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవి దేవి ఆత్మార్ప చేస్తూ అగ్ని ప్రవేశం చేశారు.

ఆయుర్వేద ఉద్యోగికి సన్మానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం: గత 37 సంవత్సరాలుగా సీఎస్ పురం మండలంలోని అరివేము ల, డీజీపేట ఆయుర్వేద వైద్య శాలలో అటెండర్‌గా పనిచేసిన మన్నేపల్లి చిన్ని శుక్రవారం పదవివిరమణ చేశారు. ఈ సందర్భంగా పదవీవిరమణ పొందిన మన్నేపల్లి చిన్నిని భార్య రమణమ్మను ఆయుర్వేద వైద్యశాల వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీపేట వైద్యశాల డాక్టర్ పుండరి కాంక్షయ్య, ఉపాధ్యాయులు వెంకటరామయ్య, ఆర్ఎంపీ వైద్యులు మరియు టీడీపీ నాయకులు షేక్ పాశ్శామియా, మన్నేపల్లి రవికుమార్, నాయుడు, సీఎస్‌పురం గ్రంథ పాలకులు ఆళ్ల భాస్కర్, హజరత్, మన్నేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

శివారెడ్డి కుమారుడి నిశ్చితార్థానికి బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు: భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు పీవీ శివా రెడ్డి కుమారుని నిశ్చితార్థం వైజాగ్ ఆర్ కె బీచ్ కాన్వెన్షన్ హాల్ విశాఖపట్నంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గము శ్రీనివాసులుతో కలసి రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ బీజేపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్య దర్శి రాజ శేఖర్,వెంకటేష్ మరియు నాయకులు తో కలసి పాల్గొనడం జరిగింది.

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు: కాకినాడ జిల్లాలో వెలసిన స్వయంభూ అన్నవరం సత్యనారాయణ స్వామిని ప్రకాశము జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సెగ్గము శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్శనార్థం వెళ్లి వ్రతం ఆచరించి స్వామి వారిని ప్రకాశం జిల్లా ప్రజలు పాడి పంటలు పుష్కలంగా ప్రసాదించాలని, అలాగే ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల పాటు పడేలా స్వామి దయ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ శివాజీ,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్,వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

క్రీడాస్ఫూర్తితో మెరుగైన ప్రదర్శన చేయాలి

అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జెండా ఎగురవేసిప్రారంభించారు.బాపట్ల,చీరాల,రేపల్లె సబ్ డివిజన్స్,ఆర్మ్ రిజర్వ్ పోలీసు అధికారులు,సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించి అడిషనల్ ఎస్పీకి గౌరవవందనం సమర్పించారు.అనంతరం క్రీడాకారులతో స్పోర్ట్స్ మీట్ ప్రతిజ్ఞ చేయించి శాంతికి చిహ్నమైన తెలుపు కపోతములు ఎగురవేశారు.క్రీడా పోటీలు ప్రారంభానికి సూచికగా బెలూన్‌లను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ జెండా ఊపి పురుషుల 100 మీటర్లల్ల పరుగు పందేన్ని ప్రారంభించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు మూడు రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.బాపట్ల,చీరాల,రేపల్లె సబ్ డివిజన్‌ల పరిధిలో ఆర్మ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు,సిబ్బందిలో పోటీలలో పాల్గొన్నారన్నారు.వారిని 5 బృందాలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని ఆ ఒత్తిడిని అధికమించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు.క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనాలని సూచించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే స్పోర్ట్స్ మీట్‌కు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల,బాపట్ల,సీసీఎస్ డిఎస్పీలు మోయిన్,రామాంజనేయులు,శ్రీనివాసరావు,జగదీష్ నాయక్,ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారధి ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయం రద్దీ

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి మార్కెట్ ధరలు పెంచిన నేపథ్యంలో శుక్రవారం అద్దంకి సబ్ రిజిస్టర్ కార్యాలయం కొనుగోలుదారులతో రద్దీగా ఏర్పడింది.భూముల మార్కెట్ ధరలు పెరగడంతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉన్నందున ముందుగా అగ్రిమెంట్లు చేసుకున్న కొనుగోలుదారులు శుక్రవారం రిజిస్ట్రేషన్లు చేయించు కునేందుకు కార్యాలయానికి వచ్చారు.సాయంత్రానికి 50 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా స్వామి వార్ల ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో నూతనంగా వేంచేసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వస్వామి సమేత అష్టలక్ష్మీ దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం అవధూత దత్తపీఠాధిపతి శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీదత్త విజయానంద తీర్థస్వామి వార్ల దివ్య సమక్షంలో వైభవంగా జరిగింది. స్వామి వార్లకు యంత్ర ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం, బ్రహ్మకలశాభిషేక, మహానైవేద్యం, మహామంగళారతి, మంత్రపుష్పం, స్వామి వారి కళ్యాణ మహోత్సవంతో పాటు స్వామీజీ వారిచే దివ్యనామ సంకీర్తన జరిగింది. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులకు అసౌకర్యము కలుగకుండ శ్రీఅనఘాదత్త పాదకాశ్రమం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

మృతుల కుటుంబాలను 'గొట్టిపాటి' పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : పలు కుటుంబలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు.మండల పరిధిలోని కొమ్మినేని వారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతల శ్రీనివాసరావు తండ్రి సుబ్బయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.అనంతరం నక్కబొక్కలపాడు ఎస్సీ కాలనీలో జంగ్రాజుపల్లి పిచ్చయ్య అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి పిచ్చయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జంగ్రాజుపల్లి నాగేశ్వరావు సతీమణి కోటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా కోటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట గ్రామ సర్పంచి దూళిపాళ్ళ బుల్లిరామయ్య, దూళిపాళ్ళ హనుమంతరావు,దరిశి రామస్వామి,గొట్టిపాటి లక్ష్మయ్య,మల్నీడి గోవిందరావు కే.ఇజ్రాయిల్ ,నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని మల్లాయ పాలెం గ్రామానికి చెందిన జూపల్లి శ్రీను కుమారుని వివాహ వేడుకలకు శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు.నూతన వరుడిని ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవానికి అధికార గుర్తింపు ఇచ్చింది.స్థానిక నల్ల గాంధీ బొమ్మ సమీపంలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, పేరాలలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అమ్మవార్లను దర్శించుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు,గుంటూరు మాధవరావు,హరీష్,ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు,తెదేపా,భాజపా, జన సేన పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- శివ దత్త క్షేత్రంలో పూజలు : చీరాలలోని శివ దత్త క్షేత్రము నకు విచ్చేసిన గణపతి సచ్చిదానంద స్వామీజీని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మర్యాదా పూర్వకంగా కలిశారు.అనంతరం శివ దత్త క్షేత్రంలో దత్త స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- తెదేపాలో చేరికలు : మండల మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తోటవారిపాలెం గ్రామ నివాసులు చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యని కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

- బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల : సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉందని బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు అన్నారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 తేదిన పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు సభలు,సమావేశాలు నిర్వహించే క్రమంలో అధికా రుల అనుమతులు తప్పనిసరి అన్నారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుదన్నారు.

డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్టుమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 15 సంవత్సరాల అనుభవం కలిగిన లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ టి అనిల్ రాజు పాల్గొన్నారు. ఆయన ఇమేజ్ ప్రాసెసింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సాంకేతికత అనేక రంగాల్లో ఎలా విస్తృతంగా ఉపయోగపడుతోందో, ముఖ్యంగా మెడికల్ ఇమేజింగ్, రిమోట్ సెన్సింగ్, నిఘా, వినోదం మరియు శాస్త్రీయ పరిశోధన వంటి విభిన్న రంగాల్లో దాని ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రెసెంట్ హెల్త్‌కేర్, ఆటోమోటివ్ మరియు సెక్యూరిటీ వంటి రంగాలలో ఆటోమేటెడ్ ఇమేజ్ విశ్లేషణకు పెరుగుతున్న డిమాండ్‌ను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం అప్పారావు, కార్యక్రమ సమన్వయ కర్త - కే లావణ్య ఇతర అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆత్మార్పణ దినోత్సవంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,బూర్లె రామసుబ్బారావు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- కర్లపాలెంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.